క్లుప్తంగా

హరీశ్‌రావుకు ఘన స్వాగతం



చౌటుప్పల్ : హరీశ్‌రావుకు స్వాగతం పలుకుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

చౌటుప్పల్ : చండూర్‌లో శుక్రవారం నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొనేందుకు వెళ్తున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకు స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, బీఆర్‌ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి, ఊడుగు మల్లేష్, గుండెబోయిన వెంకటేశం, నర్సింహ, చిన్నం బాలరాజు, రాజేందర్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: చండూరులో శుక్రవారం నిర్వహించిన రోడ్డు షోకు వెళ్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావుకు స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు.

యాదాద్రి కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ వార్షికోత్సవం

భువనగిరి : భువనగిరి పట్టణంలో యాదాద్రి కో – ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ప్రథమ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పోలా శ్రీనివాస్ గుప్తా, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గోలనుకొండ రాంబాబు, వైస్ చైర్మన్ పోతంశెట్టి రవీందర్, డైరెక్టర్లు సోమ రామకృష్ణ, ముత్యాలు,గోలనుకొండ స్వప్న, దూసరి చంద్రశేఖర్‌గౌడ్, దోంతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి,కరిపే నర్సింగ్‌రావు, ప్రమోటర్లు బచ్చు శ్రీనివాస్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

యాదాద్రిలో తీన్మార్ మల్లన్న పూజలు

యాదగిరిగుట్ట: నల్గొండ–వరంగల్–ఖమ్మం పట్టభద్రుల ఉపఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న శుక్రవారం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. స్వామి వారి పాదాల వద్ద నామినేషన్ పత్రాలు ఉంచి ప్ర త్యేక పూజలు చేశారు. వైకుంఠద్వారం వద్ద కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం కాంగ్రెస్ నా యకులతో కలిసి ర్యాలీగా నల్లగొండలో నామినేషన్ వేయడానికి తరలివెళ్లారు.

రామాలయంలో..

తుర్కపల్లి: నల్లగొండ – వరంగల్, – ఖమ్మం ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న శుక్రవారం మండలంలోని మాధాపూర్ రామాలయంలో నామినేషన్ పత్రాలకు పూజ చేశారు. అనంతరం దుర్గమ్మ గుడిలో పూజలు చేశారు. ఆయన తల్లిదండ్రులు భాగయ్య జానమ్మ ఆశీర్వాదం తీసుకుని ర్యాలీగా మండల కేంద్రానికి చేరుకున్నారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి యాదగిరిగుట్టకు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో శ్రీనివాస్, సుంకరి శెట్టయ్య, సీతనారాయణ, వైస్ ఎంపీపీ శ్రీనివాస్, కొమురయ్య, హరినాయక్, సుదర్శన్ పాల్గొన్నారు.

అంజన్‌కు నివాళి

యాదగిరిగుట్ట : సీపీఐ సీనియర్ నాయకుడు అతుల్‌కుమార్ అంజన్ మరణం సీపీఐ పార్టీకి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, పాటి రాజు, గోపగాని రాజు, వెంకటేష్, మహేష్, తోటకూరి శేఖర్, అరుణ్ ఉన్నారు.

బీజేపీలో చేరిక

బొమ్మలరామారం : మండలానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జ్ పాపరావు, మండల అధ్యక్షుడు చిమ్ముల రవీందర్ రెడ్డి, కొలను చంద్రశేఖర్ రెడ్డి, వేముల నరేష్, ఫక్కీరు రాజేందర్ రెడ్డి, తిరుమల కృష్ణాగౌడ్, ఎంపీటీసీ కుర్మిండ్ల అనిత ఈశ్వర్ గౌడ్, ఎలబోయిన రవిశంకర్, మహేష్ గౌడ్, ముక్కెర్ల గణేష్, గుండ్ల గోపాల్, వెంకటేష్, మహేష్, రాజు, పాండు, నగేష్ పాల్గొన్నారు.

రామలింగేశ్వరస్వామి ఉత్సవాలు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ని శ్రీ రా మలింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. రాత్రి శివ పార్వతుల కల్యాణాన్ని పురోహితులు చంద్రశేఖరశాస్త్రి, గంగాధరం పంతులు, కార్తీక్ శర్మలు జరిపించారు. కార్యక్రమంలో ఏనుగు సుధాకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీ యాస కవి తాఇంద్రారెడ్డి, శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ అయిలయ్య, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ ఆవిర్భావ వేడుకలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో ఐఎన్‌టీయూసీ ఆవిర్భావ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజీవ్ స్మారక భవనంలో కేక్ కట్ చేశారు. ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బోయ రాంచంద్రం,డివిజన్ అధ్యక్షుడు లగ్గోని వెంకటేశం ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ్మాగౌడ్, ఎండి.ఎజాస్‌పాష, బత్తుల శ్రీహరి, చెరుకు లింగస్వామి, బడేసాబ్, వాసిన్, కోటయ్య, ఖయ్యూం పాల్గొన్నారు.

● ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

గుండాల : ఇళ్ల సమీపాల్లో.. పాఠశాలల వద్ద.. రహదారుల వెంట ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. చేతికందే ఎత్తులో కంచె లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గుండాల మండల కేంద్రంలో బీటీ రోడ్డు వెంట ఇళ్ల మధ్యలో ఉన్న రెండు విద్యుత్ రెండు ట్రాన్స్‌ఫార్మర్లకు ఎలాంటి రక్షణ వలయాలు ఏర్పాటు చేయలేదు. దీంతో ట్రాన్స్‌ఫార్మర్లలో చిన్న చిన్న సమస్యలు ఏర్పడినప్పుడు, ఈదురు గాలులు వీచినప్పుడు ట్రాన్స్‌ఫార్మర్ నుంచి వచ్చే మిరుగులతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు జంకుతున్నారు. ఇళ్ల మధ్యలో ఉన్న ట్రాన్స్ పార్మర్లకు కంచె ఏర్పాటుచేయాలని విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండాపోయిందని పలువురు వాపోతున్నారు.



గుండాలలో ఇళ్ల మధ్యన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

● ఈత సరదా..

మోత్కూరు : ఒకవైపు సూర్యుడు భగభగలు.. మరోవైపు వేసవి సెలవు లు. దీంతో ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందడమే కాకుండా ఈత నేర్చుకునేందుకు చిన్నారులు, యువకులు వ్యవసాయ బావులను ఆశ్రయించి సరదాగా గడుపుతున్నారు. మోత్కూరు పట్టణంలోని పెద్ద చెరువు కట్ట కింద ఉన్న వ్యవసాయ బావిలో చిన్నారులు, యువకులు ఈత కొడుతూ సేదతీరుతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు రబ్బరు ట్యూబులు కట్టి ఈత నేర్పిస్తుండడంతో వ్యవసాయ బావుల వద్ద సందడి నెలకొంది.



వ్యవసాయ బావిలో ఈత కొడుతున్న చిన్నారులు, యువకులు

ఎయిమ్స్ అభివృద్ధికి కృషిచేస్తా

- బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్

బీబీనగర్: ఎంపీగా గెలిపిస్తే ఎయిమ్స్ అభివృద్ధికి కృషి చేస్తానని బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన రోడ్‌షోలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో తాను ఎంపీగా ఉన్నప్పుడు నిమ్స్‌ను ఎయిమ్స్‌గా చేయడంలో కీలక పాత్ర వహించానని కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఎయిమ్స్ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చామన్నారు. కేంద్రంలో బీజేపీ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి నిధులను తీసుకొచ్చి మరింత అభివృద్ధి చేస్తానన్నారు. మోదీ చేసిన అభివృద్ధి, అమలు చేసిన పథకాలను చూసి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, అశోక్, తరుణ్‌రెడ్డి, శ్రవణ్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, వెంకటేష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేసిందని బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం నుంచి నేతాజీ చౌరస్తా వరకు ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎంపీగా, ఎమ్మెల్సీగా ప్రజలకు ఏం చేశారని ప్రశ్నించారు. అభివృద్ధిపై ఎలాంటి చర్చకైనా తాను సిద్ధంగా ఉన్నానన్నారు. కేవలం ఆయన ఆస్తులను పెంచుకొన్నారే తప్పా ప్రజలకు చేసిందేమి లేదని విమర్శించారు. ఎంపీగా మరోసారి తనను ఆదరించాల కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఏలే భాస్కర్, రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి మల్లేశం, రాష్ట్ర నాయకులు కర్నాటి ధనుంజయ్య, పార్టీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాశం భాస్కర్, ఎన్నం శివకుమార్, సుర్కంటి రంగారెడ్డి, చిక్క కృష్ణ, గంజి బస్వలింగం, డబ్బీకార్ సాహేశ్, రాజుయాదవ్, మేకల చొక్కారెడ్డి, భైరు వెంకటేశం, ఏలే శ్రీనివాస్, సీత లక్ష్మణ్, రమేశ్ పాల్గొన్నారు.



బీబీనగర్: మాట్లాడుతున్న బూర నర్సయ్యగౌడ్

మోసపూరిత మాటలు నమ్మొద్దు

వలిగొండ : ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే మోసపూరిత నాయకుల మాటలు మోసపోవద్దని భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం రాత్రి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంపీగా గెలిపిస్తే ప్రధాని మోదీ సహకారంతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా మారుస్తానని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి, సీఎస్ రెడ్డి, లింగస్వామి, దంతూరి సత్తయ్య, బోళ్ల సుదర్శన్, జగన్మోహన్ రెడ్డి, బచ్చు శ్రీనివాస్, మచ్చగిరి, సంతోష్, అపిశెట్టి సంతోష్, పద్మారెడ్డి పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దేశ్‌ముఖి, పిలాయిపల్లి, జగత్‌పల్లి, పెద్దగూడెం, జూలూరు, కప్రాయిపల్లి, పెద్దరావులపల్లి, శివారెడ్డిగూడెం, ఇంద్రియాల, రాంలింగంపల్లి, రేవనపల్లి, ముక్తాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు సామ మధుసూధన్ రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్‌అధ్యక్షుడు తడక వెంకటేశం, మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, గునిగంటి రమేశ్‌గౌడ్, సామ మోహన్‌రెడ్డి, పక్కీరు మల్లారెడ్డి, చిలుక బుచ్చయ్య, కాసుల అంజయ్య, నోముల మమతబస్వారెడ్డి, బండారు ప్రకాశ్‌రెడ్డి, వేణురెడ్డి, దాసర్ల జంగయ్య, జక్కలి శంకర్, దుర్గం మశ్చేందర్, ల రాజారాం, పడాల సతీష్‌చారి, కొడిసెల నాగభూషణం, బందెల ఆనంద్, తోట శ్రీనివాస్, బొబ్బల జితేందర్‌రెడ్డి, ఇట్టమోని మహేశ్, పక్కీరు నర్సిరెడ్డి, కందాడి యాదిరెడ్డి, మక్తాల గోవర్ధన్, మక్తాల రమేశ్‌గౌడ్, రేనిగంట్ల లాలయ్య, మోటె బాలు, ఏనుగు దర్శన్ రెడ్డి, లాయిక్, లింగస్వామి, బద్దం రాజేశ్వర్, విష్ణువర్ధన్‌రెడ్డి, గణేశ్, వెంకటేశ్, రావుల జంగయ్య, రావుల అనిల్, దేవేందర్, ప్రభాకర్ పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

మోత్కూరు : మండలానికి చెందిన పలువురు మాజీ సర్పంచ్‌లు, మాజీ జెడ్పీటీసీ శుక్రవారం తిరుమలగిరిలో ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్‌లో చేరినవారిలో మాజీ జెడ్పీటీసీ చింతల వరలక్ష్మి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ చింతల విజయభాస్కర్‌రెడ్డి దంపతులు, మాజీ సర్పంచ్‌లు చాతరాశి అంజయ్య, పంగ సావిత్రి, మాజీ ఉప సర్పంచ్ మదూరి యాదిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ పురుగుల వెంకన్న, కోఆప్షన్ సభ్యురాలు షాహిన్‌సుల్తానా మజీద్, బోయిని యాకయ్య ఉన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని కంకణాలగూడెం గ్రామానికి చెందిన నాయకులు సరిపెల్లి సత్యనారయణ, పురుషోత్తమురెడ్డి, ఈద శంకరయ్య, మధు, మహేష్, శంకర్, రమేష్‌లు శుక్రవారం మునుగోడులో జరిగి కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా యువజన క్రీడాల కార్యాలయం సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత తైక్వాండ్, వాలీబాల్, యోగ శిక్షణ శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చిలువేరు సైదులు, ఉప్పల రవికుమార్, సూరపల్లి ప్రతాప్, కోచ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అతిథి గృహం పరిశీలన



అతిథి గృహాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఎండీ నిరంజన్

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న అతిథి గృహం పై సాక్షి దిన పత్రికలో నిరుపయోగంగా అతిథి గృహం అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఎంపీడీఓ ఎండీ నిరంజన్ అతిథి గృహాన్ని పరిశీలించారు. నిరుపయోగంగా ఉన్న అతిథి గృహానికి మరమ్మతులు చేయించి పరసరాలను శుభ్రపరిచి త్వరలో అందుబాటులోకి తెస్తామన్నారు. ఆయన వెంట ఈఓపీఆర్‌డీ పద్మావతి, ఏపీఓ బొడిగె రమేష్ పాల్గొన్నారు.

ఓట్లు అడిగే నైతిక హక్కు ఆ పార్టీలకు లేదు

- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు

వలిగొండ : ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు బీజేపీ, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలకు లేదని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో రోడ్డు షో, ప్రచారం నిర్వహించారు. అనంతరం స్థానిక దేవిశ్రీ గార్డెన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలపై కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్‌లు ఏ ఉద్యమాలు చేయలేదన్నారు. ప్రతి నిత్యం ప్రజల కోసం పోరాడే సీపీఎం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని కోరారు. సీపీఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్ మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ప్రజలందరూ ఒక సారి ఆలోచించి తనను గెలిపించాల ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్, తీగల సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి ఐలయ్య, కొండమడుగు నరసింహ, తప్పెట్ల స్కైలాబ్ బాబు, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దోనూరు నర్సిరెడ్డి, దాసరి పాండు, సిపిఎం మండల కార్యదర్శి సిరిపంగి స్వామి, మద్దెల రాజయ్య, సురేందర్, వెంకటేశం కూర శ్రీనివాస్ కల్కూరి రామచందర్, గాజుల ఆంజనేయులు, వాకిటి వెంకటరెడ్డి, ఏలే కృష్ణ, కందడి సత్తిరెడ్డి, కవిడే సురేష్, దుబ్బ లింగం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చెరుపల్లి సీతారాములు

కాంగ్రెస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం

రామన్నపేట : కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని మునిపంపుల తాజా మాజీ సర్పంచ్ యాదాసు కవితాయాదయ్యతో పాటు వివిధపార్టీల నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో మాజీ సర్పంచ్ కూనూరు రాములమ్మరవికుమార్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ మామిండ్ల పద్మారెడ్డి, ఎండీ జమాలొద్దిన్, కూనూరు అశోక్, పిల్లి యాదయ్య, సప్పిడి భాస్కర్‌రెడ్డి, బూడిద ముత్యాలు, ఎల్లయ్య, కూనూరు మల్లయ్య, ముత్తయ్య, గాదె గౌరీశంకర్, బండ్ల కుమార్, నిమ్మల కిరణ్, బూడిద రమేష్, శిరిషాల భగవంతం, విజయ్, వెంకన్న, ఐలయ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల నర్సింహ, లక్ష్మన్, ఉయ్యాల లక్ష్మీనర్సు మేకల ముత్యాలు, కూనూరు భాస్కర్ పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నకు స్వాగతం

నల్లగొండలో నామినేషన్ వేసేందుకు వెళ్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నకు రామన్నపేటలో ఎమ్మెల్యే వేముల వీరేశం ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ర్యాలీగా నల్లగొండకు బయలు దేరారు. కార్యక్రమంలో పార్టీ మండలఅధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, ఎంపీపీ పూస బాలమణి, నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, పున్న జగన్మోహన్, జినుకల ప్రభాకర్, మేడి రవిచంద్ర, ఎంపీటీసీలు ఎండీ రెహాన్, వనం హర్షినీ, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, మదూరి జ్యోతి, గోదాసు శిరీషాపృథ్వీరాజ్, రామిని రమేష్,ఎండీ అక్రం, జెల్ల వెంకటేశం, పిట్ట రాంరెడ్డి, నాగు ఆంజనేయులు, పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే వేముల వీరేశం

ఘనంగా ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



యాదగిరిగుట్ట : జెండాను ఆవిష్కరిస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

యాదగిరిగుట్ట: పట్టణంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆవిర్భావ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ యాదగిరిగుట్ట మండల ప్రధాన కార్యదర్శి కంబాల వెంకటేష్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీపీఐ జిల్లా సమితి సభ్యుడు బబ్బూరి శ్రీధర్ మాట్లాడుతూ..దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైందన్నారు. కార్యక్రమంలో నాయకులు తోటకూరి శేఖర్, పాకలపాటి రాజు, పేరబోయిన మహేష్, గోపగాని రాజు, అరుణ్, మధు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎల్లంకి మహేష్, సుద్దాల సాయికుమార్, నర్సింహచారి, లింగస్వామి, ప్రశాంత్, అంజయ్య, మనీషా పాల్గొన్నారు.

‘చామల’ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం



మోత్కూరు : ప్రచారం చేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్, లాయిఖ్‌అహ్మద్ పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి, కారుపోతుల వెంకన్న, అవిలుమల్లు, బద్దం నాగార్జున్‌రెడ్డి, నగేష్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఎం.డి.అయాజ్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని ముద్దాపురం, అరూర్, గోకారం గ్రామాల్లో కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వెల్వర్తి గ్రామంలో జరిగిన కాంగ్రెస్ గ్రామ శాఖ సమావేశంలో గ్రామశాఖ అధ్యక్షుడిగా ఇక్కుర్తి స్వామి ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి, ఎంపీటీసీ సామ రాం రెడ్డి, యాదయ్య, ఇద్దయ్య, అంజయ్య, శ్రీను ఉప్పల్ రెడ్డి, నర్సింహ, ముత్యాలు, పరమేష, కన్నయ్య, శ్రీనివాస్, అంజయ్య పాల్గొన్నారు.

రామన్నపేట : రామన్నపేట, సిరిపురం, వెల్లంకి గ్రామాల్లో శుక్రవారం కంగ్రెస్‌నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు ఎండీ రెహాన్, వనం హర్షినీచంద్రశేఖర్, మాజీసర్పంచ్ గోదాసు శిరీషాపృథ్వీరాజ్, జమీరొద్దిన్, రామిని రమేష్, జెల్ల వెంకటేశం, అక్రం, లింగం, ఎండీ నాజర్, ఆముద లక్ష్మన్, శివ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాశం విష్ణువర్ధన్, వెంకన్న, జహంగీర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మైనార్టీలంతా కాంగ్రెస్‌కు ఓటేయ్యాలని కాంగ్రెస్ మైనార్టీ సెల్ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎండీ. రఫీ అన్నారు. పట్టణ కేంద్రంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భువనగిరిలో జరగనున్న కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం పార్లమెంట్ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎండీ.ఎజాస్‌పాష, కరీం, ఆరీఫ్, ఫరాజ్, ఉస్మాన్, ముజాహీద్, ముభీద్, ఫేరోజ్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎండీ జహంగీర్‌కు ఎంపీగా అవకాశం ఇవ్వాలి



భువనగిరిటౌన్ : ప్రచారం నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

ఆత్మకూరు(ఎం): భువనగిరి ఎంపీగా సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌కు అవకాశం ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేషం అన్నారు. శుక్రవారం మండలంలోని పల్లెర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, నాయకులు గుండెబోయిన స్వామి, నాయిని కృష్ణారెడ్డి, యాదిరెడ్డి, రాంరెడ్డి, ఎల్లయ్య పాల్గొన్నారు.

ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని ప్రచారం

భువనగిరి రూరల్ : మండలంలోని తుక్కాపురం గ్రామంలో సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య, మాజీ మండల కమిటీ సభ్యుడు వడ్డెబోయిన వెంకటేశ్, మండల కమిటీ సభ్యులు కొండాపురం యాదగిరి, తుక్కాపురం శాఖ కార్యదర్శి దానయ్య, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మండలంలోని ముశిపట్ల, రాగిబావి, దత్తప్పగూడెం, పాలడుగు గ్రామాల్లో శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పైళ్ల రాంరెడ్డి, దడిపల్లి ప్రభాకర్, పానుగుల్ల రమేష్, మామిడి కృష్ణ, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని సంజీవ నగర్, హనుమాన్ వాడ, స్టేషన్ గడ్డ, ఆర్‌బీ నగర్‌లో శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,కొల్పుల వివేకానంద, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, వనం రాజు, ఎల్లయ్య, చింతల శివ,రెడ్డి మల్లేష్, నాగట్టి మారన్న, మల్లేష్, అజయ్ బాబు అంజయ్య, లక్షయ్య, గంగయ్య, క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

అత్తారింటి ఎదుట దీక్ష




అత్తారింటి ఎదుట దీక్ష చేస్తున్న బాధితురాలు

భూదాన్‌పోచంపల్లి : ప్రేమించి పెళ్లి చేసుకున్న తన భర్త కాపురానికి తీసుకెళ్లడం లేదని ఓ యువతి అత్తారింటి ఎదుట దీక్షకు దిగింది. మండలంలోని కాప్రాయిపల్లి చెందిన చెందిన గంగదేవి సాయి వలిగొండ మండలం వెల్వర్తికి చెందిన నాగమణి పేమ్రించుకుని ఈ ఏడాది జనవరి 21 శ్రీశైలంలో పెళ్లి చేసుకున్నారు. రెండు నెలల తరువాత కాపురానికి తీసుకెళ్తానని చెప్పి ఇప్పటి వరకు కాపురానికి తీసుకెళ్లకపోవడంతో నాగమణి తన తల్లిదండ్రులతో కలిసి అత్తారింటి ఎదుట టెంట్ వేసుకుని చేపట్టిన దీక్ష శుక్రవారం కొనసాగింది. అయితే సాయి కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసుకుని వెళ్లారు. పోలీసులు, అధికారులు పట్టించుకోవం లేదని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. దీక్షకు దిగిన యువతికి మహిళా సంఘాలు, గ్రామస్తులు సంఘీభావం తెలిపారు. మాయ మాటలు చెప్పి యువతిని మోసం చేసిన సాయిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

క్యామ మల్లేశ్ గెలుపునకు కృషిచేయాలి

మోత్కూరు : బీఆర్‌ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపునకు కృషి చేయాలని పలువురు నాయకులు అన్నారు. శుక్రవారం మండలంలోని దాచారం, కొండగడప గ్రామాల్లో ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. దాచారంలో ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కూలీలను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు టి.మేఘారెడ్డి, కె.యాకూబ్‌రెడ్డి, మండల కార్యదర్శి గిరగాని శ్రీనివాస్, పట్టణ పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, కార్యదర్శి గజ్జి మల్లేష్, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, మాజీ సర్పంచ్ అండెం రజితా, కడమంచి వస్తాద్, నాయకులు మర్రి అనిల్, పేలపూడి మధు, దబ్బెటి శైలజ, ఇంద్రజ్యోతి పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ యాదవ్‌ను గెలిపించుకోవాలని గ్రామ శాఖ అధ్యక్షుడు బాతుక అశోక్ అన్నారు. మండలంలోని అనాజీపుం గ్రామంలో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అందె సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ బింగి జంగయ్య, కేశవరెడ్డి, బొల్లెపల్లి మల్లయ్య, ఏదునూరి చంద్రయ్య, బొల్లెపల్లి అరవింద్, శరత్ యాదవ్, మాకోలు శివ, సుర్పంగ ఐలయ్య, భిక్షపతి, గోగు పోషా పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అశోక్

దేశం మరింత అభివృద్ధి చెందాలంటే బీజేపీని గెలిపించాలి

భువనగిరి : దేశం అభివృద్ధి సాధించాలంటే బీజేపీని గెలిపించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు జైనపల్లి శ్యాం సుందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణం(లోని బీజేపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో స్థానిక వినాయక చౌరస్తా వద్ద జరిగిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు ఏనుగు సురేష్‌రెడ్డి, సతీష్, బాలరాజ్, రాకేష్, శ్రీశైలం, నగేష్, మల్లీక, సుర్వి శ్రీనివాస్,లావణ్య, ఉమాశంకర్‌రావు, నీలం రమేష్, రవీందర్,కోటేష్, సతీష్ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని అనాజీపురంలో శుక్రవారం బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సురేష్ రెడ్డి, పడమటి మాణిక్యం రెడ్డి, భానుప్రసాద్, వినోద్ పటేల్, ఎం.ఆంజనేయులు, నగేష్, వల్లపు సతీష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కొరటికల్, కప్రాయపల్లి గ్రామాల్లో బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అబ్బయ్య, మల్లారెడ్డి, ఉదయ్‌కుమార్, కాశీనాథ్, అనితాసత్తిరెడ్డి, పరుశరాములు పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ మహిళా నాయకులు

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాపురం, బుజిలాపురం, జామచెట్లబావి, కొండాపురం, మండలంలోని పాలడుగు గ్రామంలో శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు పోచం సోమయ్య, ఉపాధ్యక్షుడు గూదె మధుసూదన్, మరాటి అంజయ్య, మరాటి అంజయ్య, భూపాల్‌రెడ్డి, యాదయ్య, విజయలక్ష్మి, సోమేశ్వరి, సునీత, నాగయ్య, కందికట్ల అజయ్, బరిగెల శేఖర్, మచ్చగిరి, శివప్రసాద్, నరేందర్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంతో పాటు రాంపూర్ తండాలో ఉపాధిహామీ పనుల వద్ద బీజేపీ నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శత్రునాయక్, మాజీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, రమేశ్, సైదులు, బోయిన క్రిష్ణ, కిరణ్, లక్ష్మీనర్సయ్య, మల్లేశం, నర్సింహులు, రాజుగౌడ్ పాల్గొన్నారు.

గుండాల : బీజేపీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని మండల ఇన్‌చార్జ్ గుజ్జ సోమనర్సయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో బీజేపీ బూత్ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రావుల మల్లేష్, అరిగె లక్ష్మణ్, పింగళి విజయ్‌భాస్కర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, ఊట్ల శ్రీనివాస్, జక్కుల రామచంద్రు యాదవ్, రాజు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని 9, 31, 35వ బూత్‌లలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, శ్రీనివాస్‌చారి, అక్కేనపల్లి శివ, పబ్బతి లింగస్వామి, చింతకింది సంపత్, గంట నవీన్, గుర్రం సంతోష్, సొప్పరి అజయ్, రాపర్తి శివ తదితరులు పాల్గొన్నారు.